ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 22-10-2025 సంపుటి : 1 సంచిక :125 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## జపాన్ ప్రధానిగా తొలి మహిళ



జపాన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. జపాన్ ప్రధానిగా తొలిసారి ఓ మహిళ ఎన్నికైందిలిబరల్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు సనే తకైచి ఎన్నికయ్యారు.

జపాన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. జపాన్ ప్రధానిగా తొలిసారి ఓ మహిళ ఎన్నికైందిలిబరల్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు సనే తకైచి ఎన్నికయ్యారు. మిగతా 2లో

## మళ్లీ మొదటికి వచ్చిన గాజా యుద్ధం



గాజా యుద్ధం మళ్లీ మొదటికి వచ్చింది. మరోసారి రఫాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది.

గాజా యుద్ధం మళ్లీ మొదటికి వచ్చింది. మరోసారి రఫాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఖాన్ యూనిస్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 29 మంది మిగతా 2లో

## కటకటాల్లోకి ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ!



జైలుకు ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ

లిబియా నిధుల కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

పారిస్‌లోని చారిత్రక లా శాంటే జైలుకు తరలింపు

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ నేడు పారిస్‌లోని చారిత్రక లా శాంటే జైలులోకి ఖైదీగా అడుగుపెట్టనున్నారు. 2007 ఎన్నికల ప్రచారం కోసం లిబియా నుంచి అక్రమంగా మిగతా 2లో

## పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు



- మహిళా సాధికారత, రక్షణకు సీఎం ప్రాధాన్యం
- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న అనిత
- పోలీసు శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని వెల్లడి
- మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వ్యాఖ్య

పోలీసు శాఖను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6,100 పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని మిగతా 2లో

## "భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది.

ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్

విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతోనే భారీగా పెట్టుబడులు

ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు

16 నెలల్లో రాష్ట్రానికి రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి

అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని స్పష్టీకరణ

అమెరికా విధించిన భారీ సుంకాలతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు భారీ ఊరట లభించింది.

భారత రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయం తీసుకుంది.

చాలాకాలంగా వైట్ స్పాట్ వైరస్ కారణంగా మన రొయ్యలపై ఉన్న అడ్డంకులు ఈ నిర్ణయంతో తొలగిపోయాయి.

ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ శుభవార్తను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

ఈ పరిణామంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది.

### వైట్ స్పాట్ వైరస్ కారణంగా ఉన్న అడ్డంకులు ఇక దూరం

### భారత రొయ్యల దిగుమతికి ఆమోదం తెలిపిన ఆస్ట్రేలియా

### ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేశ్ వెల్లడి

### అమెరికా సుంకాలతో నష్టపోయిన ఆక్వా రంగానికి గొప్ప ఊరట

### కొత్త మార్కెట్ల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సఫలం

### సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియాతో భాగస్వామ్యంపై లోకేశ్ చర్చలు ఫలప్రదం

ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో చెప్పడానికి తమ వద్ద మూడు బలమైన కారణాలు ఉన్నాయని లోకేశ్ స్పష్టం చేశారు. "మొదటిది, మా రాష్ట్రంలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థవంతమైన నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నాలుగోసారి ఈ పదవిని చేపట్టారు



అమెరికా విధించిన భారీ సుంకాలతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు భారీ ఊరట లభించింది. భారత రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా ప్రభుత్వం మిగతా 2లో

## జగన్‌కి ఎందుకంత కుళ్లు?



- గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటేషన్ ఇచ్చారు.
- ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మారబోతుందని చెప్పారు.
- గూగుల్ ఏఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామమని చెప్పిన మాధవ్.. ప్రతిపక్షాలు ప్రగతిని ఓర్వలేక మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ్ పలు కామెంట్స్ చేశారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా మిగతా 2లో

## ప్రొద్దుటూరును క్యాసినో అడ్డాగా మార్చారు

### అధికార టీడీపీ నాయకులే ఈ వ్యవహారాలను నడిపిస్తున్నారు

ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయన్న రాచమల్లు

క్యాసినో, మట్కా, బెట్టింగ్ విచ్చలవిడిగా సాగుతున్నాయని ఆరోపణ

టీడీపీ నేతలే ఈ దందాలు నడుపుతున్నారన్న రాచమల్లు



కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని, మిగతా 2లో

## వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం



2లో

మావోయిజానికి 2026 మార్చి డెడ్‌లైన్ అన్న రక్షణ మంత్రి

ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య

ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు

పోలీసు సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులు

దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వీరులకు వందనం

### పోలీసు అమరవీరులకు డిప్యూటీ సీఎం పవన్ నివాళి

పోలీసుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి అన్న పవన్

శాంతిభద్రతల కోసం పోలీసుల సేవలు అమోఘమని ప్రశంస

భీమవరం డీఎస్పీ జయసూర్యపై పవన్‌కు ఫిర్యాదులు

పేకాట శిబిరాలు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు

పశ్చిమ గోదావరి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన పవన్ కల్యాణ్



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన మిగతా 2లో

## బీజేపీని గెలిపిస్తే ఎవరు అడ్డొచ్చినా మళ్లీ నిర్మిస్తాం



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై తెలంగాణ బీజేపీ కీలక నేత, కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై తెలంగాణ బీజేపీ కీలక నేత, కేంద్రహోంశాఖ సహాయ మంత్రి మిగతా 2లో

## 'దానం నాగేందర్ మా ఎమ్మెల్యే'

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గం ఇబ్రహీం నగర్‌లోని బస్తీ దవాఖాన కు కేటీఆర్ పరిశీలించారు.

బస్తీ దవఖానను సందర్శించి పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు.

గతంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశాము.

వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తేచ్చామని అన్నారు.

జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టారు, బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

### నీతి, రీతి ఏమైనా ఉందా?..

### 90 శాతం పనులను మా ప్రభుత్వమే పూర్తి చేసింది

### 2000 పడకలతో నిమ్స్ విస్తరణను ప్రారంభించాం.

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గం ఇబ్రహీం నగర్‌లోని బస్తీ దవాఖాన కు కేటీఆర్ పరిశీలించారు. మిగతా 2లో

కనీసం హైదరాబాద్ నగరంలో చెత్త ఎత్తేవారు దిక్కు లేకుండా పోయారు. దీంతో దోమల బెడద పెరిగి, ప్రజలు తీవ్రమైన విష జ్వరాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 'దున్నపోతు ప్రభుత్వాన్ని' నిద్ర నుంచి మేల్కొల్పాలి.



## ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవద్దు



- మునుగోడులో మద్యం విక్రయాల విషయంలో తానేమి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు విరుద్ధంగా మాట్లాడటం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.
- అధికారంలోకి వస్తే బెల్ట్ షాప్ లు ఎత్తివేయిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందని, కాంగ్రెస్ శాసనసభ్యుడిగా తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదన్నారు. మిగతా 2లో

# జపాన్ ప్రధానిగా తొలి మహిళ

కాగా పార్టీలో అంతర్గత గొడవల కారణంగా జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పార్లమెంట్ సభలో సభ్యులు సనై తకైచిని ఎన్నుకున్నారు. అయితే ఇటీవల జపాన్ లో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీని సాధించలేకపోయింది.దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోగా... ఇషిబాపై ఒత్తిడి పెరిగి ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి మరీ... తకైచి విజయం సాధించింది. అలాగే నేడు పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ, జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన రికార్డుసాధించారు.64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి తొలిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. కాగా... జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్-జపాన్‌ల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు మోడీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# మళ్లీ మొదటికి వచ్చిన గాజా యుద్ధం

పాలస్తీనియన్లు మృతి చెందారు.మరణించినవారిలో పిల్లలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. రఫాలో హమాస్ ఉగ్రవాదులు తమ దళాలపై మెరుపు దాడి చేసి ఇద్దరు సైనికులను చంపారని ఆరోపించిన తరవాత ఇజ్రాయెల్ ఈ దాడులకు పాల్పడింది. కాల్పుల విరమణ చర్చల్లో పాల్గొన్న సీనియర్ అధికారి మాట్లాడుతూ.. పరిస్థితి అదుపు చేయడానికి 24 గంటలూ సంప్రదింపులు జరుగున్నాయని చెప్పారు. ఇదిలా ఉంటే ఇటీవలే ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. వారం రాజులు కాకముందే మళ్లీ యుద్ధం మొదలవ్వడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## కటకటాల్లోకి ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ!

నిధులు సేకరించారన్న నేరపూరిత కుట్ర కేసులో ఆయన దోషిగా తేలారు. దీంతో కోర్టు ఆయనకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఆధునిక ఫ్రాన్స్ చరిత్రలో జైలు శిక్ష అనుభవించనున్న తొలి మాజీ అధ్యక్షుడిగా సర్కోజీ నిలవనున్నారు.ఈ కేసులో సర్కోజీ అప్పీల్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, దానికోసం వేచి చూడకుండా వెంటనే జైలు శిక్ష అమలు చేయాలని పారిస్ న్యాయమూర్తి సంచలన తీర్పు ఇచ్చారు. “ఈ నేరం ప్రజా ప్రశాంతతకు తీవ్ర భంగం కలిగించింది” అని కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో 70 ఏళ్ల సర్కోజీ జైలుకు వెళ్లిన తర్వాతే బెయిల్ కోసం అప్పీల్ చేసుకునే వీలుంటుంది. ఆ అభ్యర్థనపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయమూర్తులకు రెండు నెలల సమయం పట్టవచ్చు.తాను ఎలాంటి తప్పు చేయలేదని, తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని సర్కోజీ మొదటి నుంచి చెబుతున్నారు. జైలుకు వెళ్లే ముందు కూడా ఆయన తన పోరాట పటిమను ప్రదర్శించారు. “జైలంటే నాకు భయం లేదు. లా శాంటే జైలు తలుపుల ముందు కూడా తల ఎత్తుకొనే నిలబడతాను. చివరి వరకు పోరాడతాను” అని ఆయన ఒక స్థానిక వార్తాపత్రికతో అన్నారు. జైలుకు వెళ్లేందుకు ఆయన ఇప్పటికే తన బ్యాగ్‌ను సిద్ధం చేసుకున్నారని, అందులో బట్టలు, 10 కుటుంబ ఫోటోలు, అనుమతించిన మూడు పుస్తకాలు ఉన్నాయని సమాచారం. ప్రఖ్యాత ఫ్రెంచ్ రచయిత అలెగ్జాండర్ డ్యూమాస్ రాసిన “ది కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టో” పుస్తకాన్ని ఆయన వెంట తీసుకెళ్లడం గమనార్హం.

# పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు

ఆమె స్పష్టం చేశారు. ఈరోజు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో నిర్వహించిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు పోలీసుల త్యాగాలే కారణమని కొనియాడారు. విధి నిర్వహణలో వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని, నేరాల నియంత్రణలో ఏపీ పోలీసులు దేశంలోనే ముందున్నారని ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనిత ఉద్ఘాటించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా 'ఈగల్ టీం'ను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించామని చెప్పారు. నిఘాను మరింత పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వివరించారు. మహిళా సాధికారత, రక్షణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందులో భాగంగా శక్తి యాప్‌ను తీసుకు వచ్చామన్నారు. అక్టోబర్ 21వ తేదీ మంగళవారం పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమర వీరులకు హెూం మంత్రి అనిత ఘనంగా నివాళులర్పించారు.

# జగన్‌కి ఎందుకంత కుళ్లు?

విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మారబోతుందని చెప్పారు.గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామమని చెప్పిన మాధవ్.. ప్రతిపక్షాలు ప్రగతిని ఓర్వలేక మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాధవ్ విమర్శించారు.ప్రియాంక్ ఖర్గే.. స్కావెంజింగ్, పెరసైట్ పదాలు ఉపయోగించడం దారుణమని మాధవ్ అన్నారు. వైసీపీ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతించడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి విశాఖకు గూగుల్ పెట్టుబడులు రావడం ఇష్టంలేదనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.'గూగుల్‌ను స్వాగతిస్తూ జగన్ కనీసం ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైసీపీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి. ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగువారు ఉన్నారు. విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడులు పెద్ద మొత్తంలో వస్తున్నాయి. సెమి కండక్టర్స్ కు ఏపి కేపిటల్ గా మారబోతుంది.

## బీజేపీని గెలిపిస్తే ఎవరు అడ్డొచ్చినా మళ్లీ నిర్మిస్తాం

బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అంటే అద్దాల మేడలు అనుకుంటారు.. కానీ బస్తీలతో నిండిన జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్ గాలికొదిలేశాయని ఆరోపించారు.మొన్న బీఆర్ఎస్‌పై కోపంతో కాంగ్రెస్‌కు ఓటు వేశారు.. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మళ్లీ మోసపోతారని అన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అన్నారు.ఎంఐఎంకు జూబ్లీహిల్స్‌లో పోటీచేసే దమ్ములేదా? అని ప్రశ్నించారు. బంజారాహిల్స్‌లో పెద్దమ్మగుడి(%ూవసఃఖఎఖ ఽష్ఠుశ్రీశ్రీఆ ఽవఎజూశ్రీవ%)ని కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చింది.. జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే గుడిని నిర్మిస్తామని బండి సంజయ్ కీలక ప్రకటన చేశారు.ఇదిలా ఉంటే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఎన్నికల్లో గెలుపొందాలని ప్రధాన పార్టీలు శాయశక్తులా కృషి చేస్తున్నాయి. రానున్న స్థానిక సంస్థలు, బల్దియా పోరుకు ఈ ఉప ఎన్నిక కీలకం కావడంతో ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. స్వతంత్ర అభ్యర్థులు సైతం భారీగా నామినేషన్లు వేస్తుండటంతో పోటాపోటీ నెలకొంది. ఇవాల్టితో నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు గడువు ముగియనుంది. రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన, 24 వరకు ఉపసంహరణకు సమయం ఉంది.

# ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవద్దు

మునుగోడులో మద్యం విక్రయాల విషయంలో తానేమి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు విరుద్ధంగా మాట్లాడటం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.అధికారంలోకి వస్తే బెల్ట్ షాప్?లు ఎత్తివేయిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందని, కాంగ్రెస్ శాసనసభ్యుడిగా తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదన్నారు. మద్యం షాపులకు టెండర్ల నేపథ్యంలో ఇటీవల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మునుగోడు నియోజకవర్గంలో మద్యం విక్రయాలపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు కండీషన్లు పెట్టిన వీడియో ఒకటి బాగా వైరల్ అయింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలతో టెండర్లు వేసేందుకు వ్యాపారులు వెనుకంజ వేస్తున్నాని దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత నిర్ణయాలపై ప్రభుత్వం సీరియస్?గా ఉన్నదని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో 'మునుగోడులో సొంత రూల్స్ నడువవ్' అంటూ మంగళవారం దిశ దినపత్రిక తెలంగాణ ఎడిషన్?లో కథనం ప్రచురించింది. తాజాగా ఓ యూట్యూబ్ చానల్?తో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి దిశ కథనంపై స్పందించారు. తాను దిశ కథనం చదివానని ఈ ప్రభుత్వం వ్యాపారులను ధనవంతులుగా చేసేందుకు పని చేస్తోందా లేక పేద ప్రజల బతుకులు వారి ఆరోగ్యం బాగుండాలని పని చేస్తుందా అని ప్రశ్నించారు.

## ఆయనకు చదువుంది.. బుద్ధి, జ్ఞానం లేదు

తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై స్థానిక మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ అనుసరిస్తున్న వైఖరిపై జేసీ ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆయన ఎప్పుడూ పోలీస్ డ్రెస్‌లో కనిపించలేదంటూ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ఈ ఏఎస్పీకి చదువు మాత్రమే ఉందని.. బుద్ధి, జ్ఞానం, తెలివి సైతం లేవన్నారు. ఈ ఉద్యోగానికి రోహిత్ కుమార్ చౌదరి అనర్హుడని స్పష్టం చేశారు. ఏఎస్పీ కార్యాలయం ముందు తాను నిరసన చేస్తే.. రోహిత్ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నాడంటూ ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో ఎక్కడైనా ఘర్షణలు జరిగి రాళ్లు రువ్వుకుంటే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతున్నారని విమర్శించారు.

# “భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది.

ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా వైట్ స్పాట్ వైరస్ కారణంగా మన రొయ్యలపై ఉన్న అడ్డంకులు ఈ నిర్ణయంతో తొలగిపోయాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ శుభవార్తను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.ఈ పరిణామంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. “భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది. ఇందుకు విశేషంగా కృషి చేసిన భారత, ఆస్ట్రేలియా ప్రభుత్వాలకు మా ప్రగాఢ కృతజ్ఞతలు” అని ఆయన తెలిపారు. కేవలం ఒకే మార్కెట్‌పై ఆధారపడకుండా, నూతన మార్కెట్లను అన్వేషించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.తన పర్యటనలో భాగంగా, సముద్ర ఉత్పత్తుల వాణిజ్యంపై ఆస్ట్రేలియాతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు లోకేశ్ చర్చలు జరుపుతున్నారు. సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా సీఈఓ వెరోనికా పాపకోస్టా, ఎంగేజ్‌మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్టెర్‌లతో ఆయన సమావేశమయ్యారు. సుస్థిర ఆక్వాకల్చర్, వాణిజ్య అవకాశాలపై వారితో చర్చించారు. “భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 60 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఈ ఎగుమతుల విలువ 7.4 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 66,000 కోట్లు)” అని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.'గ్రేట్ ఆస్ట్రేలియన్ సీఫుడ్' పేరుతో సొంత బ్రాండ్‌ను సృష్టించి, తమ ఉత్పత్తులను ప్రీమియం మార్కెట్‌కు తీసుకెళ్లిన ఆస్ట్రేలియా విధానం తనను ఆకట్టుకుందని లోకేశ్ అన్నారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని, ఏపీ సీఫుడ్ పరిశ్రమకు అవసరమైన మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కాగా, అమెరికా సుంకాల వల్ల ఏపీలోని ఆక్వా రంగం సుమారు రూ. 25,000 కోట్ల నష్టాలను చవిచూసిందని, 50 శాతం ఎగుమతి ఆర్డర్లు రద్దయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెలలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్‌లకు లేఖలు రాశారు. అమెరికాపై ఆధారపడకుండా యూరోపియన్ యూనియన్, దక్షిణ కొరియా, సౌదీ అరేబియా వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా తీసుకున్న తాజా నిర్ణయం ఆక్వా రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. సిడ్నీలోని న్యూసౌత్‌వేల్స్ పార్లమెంట్ ప్రాంగణంలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ) ప్రతినిధులతో జరిగిన రోడ్‌షోలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చడానికి తమ ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న విధానాలను, వ్యూహాలను వివరించారు.

అనుభవజ్ఞులైన నాయకత్వం.. యువత ఉత్సాహం

ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో చెప్పడానికి తమ వద్ద మూడు బలమైన కారణాలు ఉన్నాయని లోకేశ్ స్పష్టం చేశారు. “మొదటిది, మా రాష్ట్రంలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థవంతమైన నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నాలుగోసారి ఈ పదవిని చేపట్టారు. ఆయన 75 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా పనిచేసే ఉత్సాహవంతుడు. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 50 శాతం మంది యువకులే ఉన్నారు. మా మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. మేమంతా రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. ఒకప్పుడు చంద్రబాబు గారి కృషితోనే హైదరాబాద్ నేటి స్థాయికి చేరింది. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు మాకు గొప్ప అవకాశం ఇచ్చారు,” అని లోకేశ్ అన్నారు. తన పర్యటనలో ఎక్కువ సమయం కేటాయించి పలు అంశాలపై అవగాహన కల్పించిన ఆస్ట్రేలియా స్కిల్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'ఈజ్' కాదు.. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మా మంత్రం

రెండో కారణం...స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్! గతంలో ప్రభుత్వాలు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' గురించి మాట్లాడేవని, కానీ తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను ఆచరణలో చూపిస్తున్నామని లోకేశ్ అన్నారు. “మా ప్రభుత్వ విధానాలకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. భారత చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వచ్చింది. ఇది కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు, సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో కూడిన గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్. ఈ భారీ ప్రాజెక్టును కేవలం 13 నెలల్లోనే పూర్తిచేశాం. ఇది గూగుల్‌తో చేసుకున్న ఒప్పందం కంటే కేవలం ఒక నెల మాత్రమే ఎక్కువ. మీరు మాతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్” అని ఆయన వివరించారు.ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడానికి తాము అనుసరిస్తున్న వాట్సాప్ గ్రూపుల విధానాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. “మేము మొదట ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేస్తాం. నా కార్యాలయంతో పాటు సంబంధిత మంత్రులు, అధికారులు ఇందులో ఉంటారు. ప్రతిరోజూ ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష జరుగుతుంది.

# 'దానం నాగేందర్ మా ఎమ్మెల్యే'

బస్తీ దవఖానను సందర్శించి పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు.గతంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశాము. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తేచ్చామని అన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టారు, బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బస్తీ దవాఖానాలను పరిశీలించారు. నాలుగు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. బస్తీ దవాఖానాలలో 108 రకాల మందులు అందుబాటులో ఉండాలి, కానీ ప్రభుత్వం సరిగ్గా పట్టించుకోవడం లేదు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవలు కూడా కాంగ్రెస్ పాలనలో పడకేశాయి. గత ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో పేదల కోసం నాలుగు 'టిమ్స్' వెయ్యి పడకల ఆసుపత్రులను ప్రారంభించింది. 2000 పడకలతో నిమ్స్ విస్తరణను ప్రారంభించాం. 90 శాతం పనులను మా ప్రభుత్వమే పూర్తి చేసింది, కానీ ఈ ప్రభుత్వం 10 శాతం పనులు కూడా పూర్తి చేయడం లేదు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉందో దీనితో అర్థమవుతుంది. హైదరాబాద్ నగరంలో కనీసం పారిశుధ్య నిర్వహణ కూడా చేయడం లేదు. కనీసం హైదరాబాద్ నగరంలో చెత్త ఎత్తేవారు దిక్కు లేకుండా పోయారు. దీంతో దోమల బెడద పెరిగి, ప్రజలు తీవ్రమైన విష జ్వరాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 'దున్నపోతు ప్రభుత్వాన్ని' నిద్ర నుంచి మేల్కొల్పాలి. వెంటనే బస్తీ దవాఖానాలతో పాటు పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించాలి. మేము 450 బస్తీ దవాఖానాలను పెట్టాము, కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మరో 450 దవాఖానాలు పెట్టాలి. టిమ్స్ ఆసుపత్రులను వెంటనే పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలి. లేకుంటే త్వరలో టిమ్స్ ఆసుపత్రుల వద్ద ధర్నా చేస్తామని కేటీఆర్ కీలక ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయినప్పటికీ, ఆయన పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఎలా వచ్చింది?. ఆయన ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీలో చేరారు అనే విషయం ప్రజలందరికీ తెలుసు. ఎమ్మెల్యేల చేరికల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నీతి లేదు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు, తాము ఏ పార్టీలో చేరామో కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది. అవినీతి కరప్ట్ కాంగ్రెస్ పార్టీకి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకులుగా ఉన్నారు. మా పార్టీ ఎమ్మెల్యేలు చేరలేదని చెప్తూనే, సిగ్గు లేకుండా మా పార్టీ ఎమ్మెల్యే పేరును స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఏఐసీసీ చేర్చిందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మా పార్టీకి చెందిన ఎమ్మెల్యే పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉండటం ఏంటి అని ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏఐసీసీ విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు ఉండటంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇవాళ ఖైరతాబాద్ బస్తీదవాఖానాను పరిశీలించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కు నీతి, రీతి ఏమైనా ఉందా అని నిలదీశారు. అది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కాదని ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఎద్దేవా చేశారు. మా పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ తీసుకుపోయి కరప్షన్ కు పాల్పడిందని ఆరోపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పీకర్ వద్ద ఒకలా బయట మరోలా వ్యవహరిస్తున్నారని.. వారు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు. దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఉప ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. బస్తీ దవాఖానా, అంగన్ వాడీలకు వెంటనే జీతాలు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ కమిటీ:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతకు ఆనంద్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటింటారు. ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి అక్కడి దుస్థితులపై అధ్యయనం చేస్తుందని చెప్పారు. ఈ కమిటీ ఇచ్చే నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు .

# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వీరులకు వందనం

పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు.“విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను” అని పవన్ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. పోలీసుల సేవలు, వారి త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని కొనియాడారు.ప్రజా భద్రత, శాంతి పరిరక్షణ విషయంలో పోలీసులు అలుపెరగకుండా పనిచేస్తున్నారని పవన్ ప్రశంసించారు. నేరాల రేటును తగ్గించేందుకు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రణాళికలు అభినందనీయమని ఆయన అన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారశైలిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. డీఎస్పీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ఎస్పీని ఆయన ఆదేశించారు.భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఆయన నేరుగా సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి పలు ఫిర్యాదులు అందాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న పవన్ కల్యాణ్ నేరుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు.తన దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, డీఎస్పీ జయసూర్య పనితీరుపై నివేదిక పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు సివిల్ వివాదాల జోలికి వెళ్లకుండా చూడాలని, ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ శాంతిభద్రతలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు.అంతేకాకుండా, భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణల విషయాన్ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత, డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పండుగపూట కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద పడి హరీష్ రావు ఏడుస్తున్నడు.. ఇంట్లో కూర్చోలేక నోటికొచ్చినట్లు వాగుతున్నడు అని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని పిచ్చి మాటలు మాట్లాడుతున్నామని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటం చూసి హరీష్ రావు ఓర్వలేకపోతున్నాడని సీరియస్ అయ్యారు. పదేళ్లలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో, బీఆర్ఎస్ నాయకులు ఎంత విచ్చలవిడిగా వ్యవహరించారో అందరికీ తెలుసని అన్నారు. నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య అత్యంత దురదృష్టకరమని చెప్పారు. దొంగను పట్టుకునే క్రమంలో ప్రమోద్ వీరమరణం చెందాదని అన్నారు. ఈ ఘటనను కూడా హరీష్ రావు రాజకీయాలకు ఉపయోగించుకోవడం నీచమని విమర్శించారు.“ఇరవై నాలుగు గంటల్లో హంతకుడిని పట్టుకున్నాం.. తెలంగాణ పోలీస్‌ల సమర్థతకు ఇది నిదర్శనం.. ఇకనైనా హరీష్ రావు జాగ్రత్తగా ఉండాలి.. ప్రతిదీ రాజకీయం చేయడం మంచిది కాదు.. కేబినెట్‌లో మంత్రుల కొట్టుకున్నారని హరీష్ రావు అసత్య ప్రచారం చేస్తున్నాడు.. ఈ విషయం అందరికీ తెలుసు.. కవిత కొట్టిన దెబ్బకు హరీష్ రావు మైండ్ బ్లాంక్ అయింది.

# ప్రొద్దుటూరును క్యాసినో అడ్డాగా మార్చారు

అధికార టీడీపీ నాయకులే ఈ వ్యవహారాలను నడిపిస్తున్నారని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పట్టణంలో క్యాసినో, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి జూద క్రీడలు విచ్చలవిడిగా సాగుతున్నాయని ఆయన విమర్శించారు.ఈ అక్రమ కార్యకలాపాలను టీడీపీకి చెందిన కీలక నాయకులే స్వయంగా నిర్వహిస్తున్నారని రాచమల్లు ఆరోపించారు. గోవాలో క్యాసినోలు నడిపే వారే ఇక్కడ కూడా ఈ దందాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23, 24, 25 తేదీలలో జూదం కోసం కడప నుంచి హైదరాబాద్ మీదుగా గోవాకు వెళ్లేందుకు ఇండిగో విమానంలో నిర్వాహకులు టికెట్లు కూడా బుక్ చేసుకున్నారని ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. పట్టణంలో గంజాయి అమ్మకాలు పెరిగిపోయి యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలతో పాటు, ప్రొద్దుటూరు కేంద్రంగా కొందరు టీడీపీ కౌన్సిలర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని, నకిలీ మద్యం కూడా విరివిగా విక్రయిస్తున్నారని రాచమల్లు ఆరోపించారు. “పేద ప్రజల రక్తాన్ని టీడీపీ నేతలు పీల్చేస్తున్నారు. ఈ అక్రమాలన్నీ పోలీసులకు తెలిసినా ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నారు” అని ఆయన అన్నారు.యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ కార్యకలాపాలను తక్షణమే ఆపాలని టీడీపీ నాయకులను డిమాండ్ చేశారు. జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ అయినా ఈ అక్రమాలపై దృష్టి సారించి, వాటిని అరికడతారని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రొద్దుటూరులో శాంతిభద్రతలను కాపాడాలని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు.ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యానించారు.ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు.ఈ దీపావళి చాలా ప్రత్యేకమైనదని ప్రధాని అభివర్ణించారు. దేశంలోని మారుమూల జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో తొలిసారిగా దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో అట్టుడికిన ఈ ప్రాంతాలు ఇప్పుడు పూర్తిగా ప్రశాంతంగా మారాయని అన్నారు. హింసా మార్గాన్ని వీడిన ఎందరో మన రాజ్యాంగంపై విశ్వాసంతో అభివృద్ధి ప్రవంతిలో కలుస్తున్నారని, ఇది దేశానికి గొప్ప విజయమని మోదీ పేర్కొన్నారు.ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంస్కరణలను కూడా మోదీ ప్రస్తావించారు. నవరాత్రుల తొలి రోజు నుంచే తగ్గిన జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని, 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ద్వారా ప్రజలు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. పలు సంక్షోభాలతో ప్రపంచం అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. సమీప భవిష్యత్తులోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించి, 'ఇది స్వదేశీ!' అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తిని పెంపొందించాలని, అన్ని భాషలను గౌరవించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకుని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు.ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినప్పుడు దాని కాంతి తగ్గదని, ఇంకా పెరుగుతుందని దీపావళి మనకు నేర్పుతుందని మోదీ అన్నారు. అదే స్ఫూర్తితో సమాజంలో సామరస్యం, సహకారం, సానుకూలత అనే దీపాలను వెలిగిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని తెలిపారు.

# వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం

వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. “ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది” అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. “గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి” అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునీకీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# మాలేపాటి సుబ్బానాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

## - నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి





**- కావలి : గాయత్రి వార్తలు**
**- కిషోర్ రిపోర్టర్ దాసరి**

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మాలేపాటి సుబ్బా నాయుడు మరియు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాలేపాటి బానుచందర్ స్మారకార్థం సోమవారం కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా 2022 నుండి 2024 వరకు సుబ్బానాయుడు ఎంతో నిబద్ధతతో పనిచేశారన్నారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారన్నారు. ఆయన అకాల మరణం కావలి నియోజకవర్గానికి మాత్రమే కాకుండా, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన మరణం పార్టీ కార్యకర్తలందరినీ దుఃఖంలో ముంచేసిందని అన్నారు. తన ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలోనే సుబ్బానాయుడు సోదరుని కుమారుడు బానుచందర్ కూడా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించడం హృదయ విదారకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువ నాయకుడిగా ఎదుగుతున్న బానుచందర్ భవిష్యత్తులో పార్టీకి అద్భుతమైన నాయకత్వం చూపుతాడని అందరూ నమ్మిన సమయంలో ఆయన అకాల మరణం దగదర్తి మండలానికి తీరని లోటని తెలిపారు. సుబ్బానాయుడు సేవలను గుర్తించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని, రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలను వినియోగించుకోవాలని చంద్రబాబు భావించారన్నారు. కానీ అకాల మరణం రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి, ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు పెద్ద నష్టమని అన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, ఆ ఇద్దరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఆ కుటుంబానికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పుష్పాంజలి ఘటించారు..

# వెలుగుల పండుగగా దీపావళి

**- జరుపుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**గాయత్రి వార్తలు:** దీపావళి పండుగ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహభరితంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఇంటి వద్ద దీపాలను వెలిగించి, బాణాసంచా కాల్చి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజలతో కలిసి పండుగ జరుపుకుంటూ అందరితో సంతోషంగా మెలిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ %–% "దీపావళి వెలుగుల పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐక్యత నింపాలని కోరుకుంటున్నాను. చీకటి పై వెలుగు గెలిచిన ఈ పండుగ మన జీవితాల్లో కొత్త ఆశలు, అవకాశాలు తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను. మన సమాజంలో సౌహార్ధం, ప్రేమ, అభివృద్ధి పరిమళాలు వ్యాపించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే, ప్రజలు సురక్షితంగా పండుగ జరుపుకోవాలని, పర్యావరణహిత ప్రమిదలు, బాణాసంచాలు వాడాలని సూచించారు. పరకాల నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీ నిధులతో ప్రజల దాహాన్ని తీర్చిన బిజెపి పార్టీ...

**గాయత్రి వార్తలు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరు మోటారు గాంధీ విగ్రహం వద్ద గల జిపి వాటర్ ట్యాంక్ వద్ద బోరు మోటారు బిగించడం జరిగింది. అడగగానే ఎంపీ నిధుల నుండి 2 లక్షల రూ,, కేటాయించి బోర్లను మోటార్ల సామాగ్రిని సాంక్షన్ చేయడమే కాకుండా మండల అభివృద్ధి మరిన్ని నిధులు కేటాయిస్తానని కేంద్ర సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చినందున భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున మరియు గ్రామస్తులు తరపున ఎంపీ బండి సంజయ్ కుమార్ కి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు గంట అశోక్ నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు నరేష్ స్వామి హనుమాన్లు రాజేష్ స్వామి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మౌన నిరాహార దీక్ష చేస్తున్న గ్రామ ప్రజలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

వేడా%శీ% గ్రామం మరియు పెద్ద మిట్టకండ్రిగ ఎంపీపీ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాల ప్రాంగణంలో ఈ రోజు మౌన నిరాహార దీక్ష చేశారు. వాన సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి నిరాహార దీక్ష కొనసాగించారు. ముందుగా గ్రామంలోని స్కూల్ కు తాళాలు వేసి దీక్షలో కూర్చున్నారు. తక్షణం శ్రీకాళహస్తి ఎంపీడీవో పెంచల శ్యామ్ మరియు ఎం.ఈ.ఓ బాలయ్య గారు స్పందించి గ్రామ ప్రజల నుంచి అర్జీని స్వీకరించి సంబంధిత అధికారులకు తెలుపుతామని, రెండు రోజులు సమయం తీసుకొని వారికి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ... పెద్దమిట్ట కండ్రిగ గ్రామంలోని ఎంపీపీ స్కూల్ ను సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నమీట్ట కండ్రిగ స్కూల్ కు విలీనం చేశారు, కానీ చిన్నపిల్లలు ఈ ఊరు నుంచి ఆ ఊరు స్కూల్ కి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు, అలాగే వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగుతున్న సమయంలో చాలా అవస్థలు పడుతున్నారని, తల్లిదండ్రులు నిరాహార దీక్ష చేస్తున్నమని తెలిపారు . అలాగే పై సమస్యపై ఎన్నోసార్లు ఉన్నతాధికార దృష్టికి తీసుకువచ్చిన ఎవరు స్పందించడం లేదు మరియు గౌరవ శ్రీకాళహస్తి శాసనసభ్యులు గారికి అర్జీ ఇచ్చిన తర్వాత, వారు కూడా కలెక్టర్ గారితో మాట్లాడి సమస్యను వివరించారు. అయినా కూడా అధికారులు స్పందించలేదు. దయచేసి మా బాధను పట్టించుకోవాలని మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరినారు. పై కార్యక్రమంలో గ్రామ ప్రజలు దేవా రెడ్డి, మనోహర్ ,బాబుజి, అంజి, సుబ్రహ్మణ్యం ,మురగ రోసి రెడ్డి, కృష్ణ మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.



# దీపావళి పర్వదినం సందర్భంగా పాత పాల్వంచ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన దీప సేవలో పాల్గొన్న -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**గాయత్రి వార్తలు:**
దీపాల పండుగ దీపావళి పర్వదిన సందర్భంగా పాత పాల్వంచలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు తోపాటు సోమవారం రాత్రి,దీపసేవ, నిర్వహించారు. దేవాలయం పూజారి దాసోజు సతీషాచార్యులు, వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో,షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేశారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. భక్తులకు బహుమతులు పంపిణీ చేసిన కొత్వాల: దీపసేవ, లో పాల్గొన్న ఏడుగురు మహిళా భక్తులకు బహుమతులుగా చీరలను కొత్వాల, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రతి ఇంట దీపాలు పెట్టే పండుగ దీపావళి, అని చీకటిని తరిమికొట్టి ప్రజలందరి జీవితాల్లో వెలుగులను సరికొత్త కాంతులు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు,ముదిగొండ శ్రీనివాసరావు, పాశం నాసరయ్య, పెద్దింటి రాంబాబు,పాశం నరసింహారావు,గూడపాటి ప్రసన్న, ముత్యాల కృష్ణవేణి,కట్ట కృష్ణకుమారి,ఆవుల శైలజ,రాణి అరుణ,పద్మ,పుష్పావతి,రమ్యశ్రీ వీర రాఘవమ్మ,సూర్యకాంతం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రజలకు అత్యవసర విజ్ఞప్తి

**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

?బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో, రాబోయే రెండు రోజులలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ?ఈ నేపథ్యంలో , శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని తెలియజేశారు.

**ప్రజలు కూడ తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు :**



లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలన్నారు. వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దన్నారు. పాత మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా సురక్షిత ప్రాంతంలో ఉండండి.ఎలక్ట్రిక్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు. ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి.వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలన్నారు.

# శ్రీకాళహస్తి ప్రజలకు ఎమ్మెల్యే భరోసా మరియు విజ్ఞప్తి

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

నైరుతి బంగాళాఖాతంలో అల్ప పీడనం తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. అదేవిదంగా కూటమి నాయకులు, అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. చెరువులు, కుంటలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు అధికారులను ప్రజలు కూటమి నాయకులు అప్రమత్తం చేయాలని, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురుస్తుందన్నారు. ఈరోజు ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...... రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంటల కోతలు చేయరాదని, కల్లాలలో ఉన్న పంటలు కాపాడుకోవడానికి టార్పాలిన్ పట్టాలతో సిద్ధంగా ఉండాలన్నారు. కూటమి నాయకుల అధికారులు, గ్రామ వార్డు,సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా చెరువులు, నీటి కుంటలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున అటువంటి అవకాశం ఉన్న ప్రాంతాలను ప్రజలు, అధికారులు గుర్తించి ముందుగానే ప్రమాదం జరగకుండా సస్యరక్షణ చర్యలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అధికారుల, కూటమి నాయకులు ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందుకు సాగాలన్నారు.



# జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం.. సురేఖ వివాదం ముగిసింది: టిపిసిసి చీఫ్

**గాయత్రి వార్తలు:** తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు.నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ




మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.. (

# ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి

**గాయత్రి వార్తలు:** దీపావళి సందర్భంగా టీఎన్జీవో ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ను మంగళవారం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ, కార్యదర్శి రవి పాల్గొన్నారు.



# జై దుర్గ భవాని. లక్ష్మీ పూజలు పాల్గొన్న, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి.

**గాయత్రి వార్తలు:** ¯ మండలంలోని ముంగి చౌరస్తాలో గల జై దుర్గా భవాని సామిల్ యజమాని మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, ముంగిలో గ్రామంలో గల సిద్ధివినాయక ఫర్టిలైజర్ యజమాని శ్రీకాంత్ రెడ్డి hb ఆహ్వానం మేరకు లక్ష్మి పూజలో పాల్గొన్న లితెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్. వారితో పాటు సీనియర్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దిన్, మొహమ్మద్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్లు మల్ రెడ్డి, అమీర్, మొగుడంపల్లి మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాష్, తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సీడ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఝరాసంఘం మండల రైతులు

**గాయత్రి వార్తలు:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన తెలంగాణ సీడ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తన ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి జిల్లా నుంచి ఇద్దరు రైతులు పాల్గొన్నారు సంగారెడ్డి జిల్లా నుండి ఝరసంఘం మండలం ఏ ఈ ఓ సంపత్ బొప్పనపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ రెడ్డి మరియు కక్కర్ వాడ గ్రామానికి చెందిన రైతు గోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది




సమావేశంలో తెలంగాణ రైతులతో మాట్లాడుతూ తెలంగాణ సీడ్స్ శనగలు నల్ల కుసుమను తెల్ల కుసుమను 50 శాతం సబ్సిడీ కింద రైతులకు అందజేయాలని పేర్కొన్నారు సమావేశంలో మరియు రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు అలాగే పత్తి రైతులకు త్వరలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కప్పస్ వెబ్సైట్ ద్వారా సిసిఐ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే ఎక్కడ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది . కార్యక్రమంలో ప్రతి జిల్లా నుంచి ఇద్దరు రైతుల చొప్పున కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా'41 మంది ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులైరజేషన్'

**గాయత్రి వార్తలు:** జిల్లాలోని వివిధ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 41 మంది ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషన్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఈఓ మాట్లాడుతూ.. డీఎస్సీ ద్వారా 2019, 2020 సంవత్సరంలో నూతనంగా నియామకం అయిన ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషన్ చేసినట్లు పేర్కొన్నారు.



# పోలీసుల మెరుపు దాడి..! పట్టుబడ్డ పేకాట రాయుళ్లు..!









- జెడ్ స్పీడులో పేకాట రాయుళ్లు పట్టుకున్న సబ్-ఇన్స్పెక్టర్ నరేష్.

**గాయత్రి వార్తలు:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల పరిధిలో ని సజ్జాపూర్ , పైడిగుమ్మల్, మానియర్ పల్లి గ్రామాలలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కోహీర్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ల బృందంతో తనిఖీలు నిర్వహించగా సజ్జాపురంలో, పైడిగుమ్మల్,మానియర్ పల్లి ,గ్రామలలో మొత్తం 17 మంది పేకాట రాయుళ్లను అదుపులో తీసుకున్నరు.కోహిర్ ఎస్సై. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆయా గ్రామాలలో పేకాటలో రాయుళ్ల భరతం పట్టారు వారి నుండి స్వాధీనం చేసుకున్న సొమ్ము మొత్తం సజ్జాపురంలో రెండు వేయిల మూడు వందల పది రూపాయలు (2310) ,పైడిగుమ్మల్ గ్రామం లో ఐదు వేయిల ఆరు వందల ఎనభై రూపాయలు (5680),మానియర్ పల్లి గ్రామం లో నాలుగు వేయిల రెండు వందల పది రూపాయలు,మొత్తం పన్నెండు వేయిల రెండు వందల రూపాయలు, సొమ్మును స్వాధీనం చేసుకున్నారు అలాగే సెల్ ఫోన్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. కోహిర్ మండలంలో చుట్టుపక్కల గ్రామాలలో జూదం ఆడినట్లయితే తమకు సమాచారం ఇవ్వగలరని అన్నారు. పేకాట ఆడినట్లయితే వారి పైన చట్టరీత్యా నేరం కింద తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# మద్దికుంటలో పేదల భూముల కబ్జా: ప్రభుత్వానికి విజ్ఞప్తి

**గాయత్రి వార్తలు:** సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో 170, 171 సర్వే నంబర్లలో ఉన్న పేదల భూములను కొందరు వ్యక్తులు ప్రైవేటు సంస్థతో కలిసి కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 2022లో ఆధార్ కార్డు చూపించి ఎకరానికి రూ. 20-30 వేలు ఇచ్చి, రిలయన్స్ గ్యాస్ పైపులైన్ ఉందని చెప్పి మోసం చేశారని, అయితే అది అబద్ధమని తేలిందని బాధితులు తెలిపారు. ఇందిరమ్మ పరిపాలనలో పేదల కోసం కేటాయించిన ఈ భూములను తిరిగి ఇప్పించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# కుటుంబ సమేతంగా దీపావళి జరుపుకున్న మాజీ మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు



**గాయత్రి వార్తలు:** కరీంనగర్ నగరంలో దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగర మాజీ మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు తమ కుటుంబ సమేతంగా భగత్‌నగర్ నివాసంలో దీపావళిని వైభవంగా జరుపుకున్నారు.వారి కుమారుడు ప్రద్యుమ్ రావుతో కలిసి టపాసులు కాల్చుతూ, క్రాకర్స్ పేలుస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. వెలుగుల పండుగను కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి హర్షాతిరేకాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అపర్ణ సునీల్ రావు మాట్లాడుతూ..ఈ దీపావళి పర్వదినం నగర వాసుల జీవితాల్లోని చీకట్లను తొలగించి వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను. లక్ష్మీదేవి కటాక్షంతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలి అన్నారు.నగర ప్రజలకు మాజీ మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌తో జాగ్రత్త: సజ్జనార్

**గాయత్రి వార్తలు:** మీ పిల్లల పేర్లు చెప్పి, వారు ఏడుస్తున్న శబ్దాన్ని మీకు వినిపించే అవకాశం ఉందన్న సజ్జనార్ మానసిక ఆందోళనకు గురై భయపడవద్దని విజ్ఞపి అత్యాశ, భయం... ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంలా మారుతున్నాయని వ్యాఖ్య మీ పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే నకిలీ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరిక జారీ చేశారు. మీ పిల్లల పేర్లను చెప్పి, వారు ఏడుస్తున్న శబ్దాన్ని మీకు వినిపిస్తే మానసికంగా ఆందోళనకు గురై భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. అత్యాశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని ఆయన అన్నారు. మీ పిల్లలు, బంధువుల వ్యక్తిగత విషయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని సూచించారు. బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సజ్జనార్ సూచన చేశారు. ఈ మేరకు హెల్ప్ లైన్ నెంబర్‌ను పంచుకున్నారు. హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని, లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ http://cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

